# డ్రామా కష్టాలు!! - by SKU



దాదాపు రెండు నెలల క్రితం అనుకుంటా మా కంపెనీ ప్రెసిడెంట్ ఒక మైల్ పంపించారు అందరికీ, అక్టోబర్ ఆఖరి వారం మేమంతా సెప్టెంబర్ రష్ ని తట్టుకొన్న శుభ సందర్భం లో సెలబ్రేట్ చేసుకోవాలి అని. సెప్టెంబర్ రష్ అంటే, మాది విద్యార్థులు, స్కూళ్ళ కి సంబంధించిన సాఫ్ట్ వేర్. మాకు ఎక్కువ రష్ స్కూళ్ళు మొదలైనప్పుడూ, శలవల తరువాతా వుంటుంది. ఈ మైల్ లో, అందరమూ ఒక రాంచ్ కి వెళ్ళి ఆ వారాంతం ఏ టెన్షనూ లేకుండా సంతోషంగా కుటుంబాలతో గడపొచ్చు అని ఆయన ఆలోచన!

మైల్ పంపించి వూరుకోలేదు, మేము ఈ సెప్టెంబర్ రష్ సమయం లో ఎప్పటికన్నా ఎక్కువ సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ, ప్రతీ వారం మీటింగ్ లు పెట్టి, ఈ అక్టోబర్ వీకెండ్ రిట్రీట్ కోసం ఏర్పాట్లని స్వయంగా పర్యవేక్షించేవారు. అయిదు కమిటీలు కూడా వేసారు. నన్ను డ్రామా కమిటీకి ఆర్గనైజర్ ని చెసారు. అక్కడే మొదలయింది నా కథ!

డ్రామా అంటే ఆయనకి ఏదన్నా సురభి సంస్థ టైపు నాటకం వేయించాలని కోరికా మనకా అంత సీను లేదు అని అడిగాను డ్రామా అంటే ఏమిటి? అని. అది నేను చెప్తే నువ్వెందుకూ, అన్నీ ప్లాన్ వేసుకో, వాలంటీర్స్ ని తీసుకొని ఏదో ఒక అయిడియా తో డిన్నర్ టైము లో నీ ఈవెంట్ ప్రదర్శించు అన్నారు. నేను బిజీ లో వుండి ఎవరినీ ఏమీ అడగలేదు. నేనే ఏవో ఆలోచనలు, కొంత ఇంటర్నెట్ లో పరిశోధనా చేసాను. మన రచ్చబండ లో కూడా పోస్ట్ చేసాను ఏవన్నా కొత్త అయిడియాలు వుంటే చెప్పమని. మా ప్రోగ్రెస్ మీటింగ్ లలో నాకు వచ్చిన అయిడియాలు, ఇతరులు చెప్పిన అయిడియాలు చెప్తే ఎవరూ అంతగా నన్ను సపోర్ట్ చెయ్యలేదు. ఇటు పని తీరిక వుండటం లేదు, డ్రామా ఏర్పాటు ఎక్కడ వేసిన గొంగళీ అక్కడే అన్నట్టు వుంది ఏమి చెయ్యటమా అని బెంగ పట్టుకుంది.

ఆఖరికి ఒక నెల రోజులు వుంది అనగా, సరే, మా మిగిలిన టీమ్ ని ముందు సెలెక్ట్ చేసుకొని, అప్పుడు వాళ్ళ ఆలోచన కూడా పరిగణ లోకి తీసుకొని అప్పుడు ఆలోచించచ్చు అని అందరికీ ఒక మైల్ పంపించాను, ఎవరికన్నా డ్రామాలలో ఇంట్రస్ట్ వుంటే అందరం కలిసి ఒక ఈవెంట్ ని ప్రెజెంట్ చేద్దాం అని. కానీ ఒక్కళ్ళూ నాకు సమాధానం పంపించలేదు. నా బెంగ మరింత ఎక్కువ అయింది! లంచ్ టైమ్ లో అందరం కలిసినప్పుడూ ఎప్పుడన్నా ఎవరన్నా నా డస్క్ దగ్గరకి వచ్చినప్పుడూ వాళ్ళ వాళ్ళ ఇంట్రెస్ట్ లూ అవీ తెలుసుకోవటానికి లోపాయకారిగా కూపీలు లాగటం మొదలెట్టాను మరీ డైరెక్ట్ గా అడిగేస్తే అంతే డైరెక్ట్ గా "NO" అనేస్తారెమో అని భయం వేసి. అబ్బే అది కూడా పని చేయలేదు.

ఇంక ఇలా కాదు అని, మర్నాడు ఒక పెన్నూ, నోట్ బుక్కూ పట్టుకొని అందరి దగ్గరకీ వెళ్ళాను దాడికి! అందరినీ వెర్రి బలవంతం స్టెప్ ఇది! ఏమాత్రం మొహమాటం గా లేదు అనటం కానీ నసగటం కానీ చేసిన వాళ్ళని "లేదు నువ్వు ఏక్ట్ చేయగలవు.. నాక్కూడా ఏమీ రాదు. మనందరం కలిసి దంచేద్దాం!" అని మొత్తానికి ఒక పది మంది వాలంటీర్స్ ని సంపాదించాను.

నా ఈ బలవంతపు బ్రాహ్మణార్థం గురించి ఎవరూ నాదగ్గర ఏమీ అనలేదు కానీ, ఆ రోజు మేమంతా ఒక జపనీస్ రెస్టారెంట్ లో డిన్నర్ అనుకున్నాము అక్కడికి మాతో వచ్చిన మా ప్రెసిడెంట్ తో

తమ మొర పెట్టుకున్నారు. నేను కొంచెం లేట్ గా పెళ్ళారు డిన్నర్ కి. పెళ్ళగానే మా ప్రెసిడెంట్ అడిగారు ఏమిటీ అందరినీ బలవంతపు ఏక్టర్స్ చేసేస్తున్నావుట!? మార్కెటింగ్ టీమ్ కి మారిపోతావేమిటీ? అని!

తను కూడా మా టీమ్ లో వుండటానికి సిద్ధం అని చెప్పారు. అలా మొత్తం ఒక పది పైన టిమ్ మెంబర్స్ తయారయ్యారు. ఇప్పుడు వెంటనే చేయాల్సినది అసలు మా కార్యక్రమం ఏమిటీ అనేది సిర్ణయించటం! అందరినీ లంచ్ మీటింగ్ కి పిలిచాను. ఒక అరగంట లో బోలెడన్ని అయిడియాలు! ఆఖరికి డిన్నర్ థియేటర్ అంటే, "Murder Mystery" ఆట ఆడాలి లేకపోతే హేలోవీన్ కూడా కలిసింది కనుక Haunted House డ్రామా ఏదన్నా ఆలోచించాలి అని అన్నారు. అయితే, ముస్లిం రంజాన్ మాసం కూడా ఇదే సమయం లో వస్తుంది, హేలోవీన్ కి సంబంధించినది అయితే చేయటం వారి మతానికి వ్యతిరేకం అవచ్చు అని కొంత మంది అన్నారు. దానితో హేలోవీన్ ని డ్రాప్ చేసేసి, Murder Mystery చేద్దాం అని సిర్ణయించాము. మాలో ఒక అమ్మాయి తన దగ్గర Murder Mystery స్క్రిప్ట్ వుంది దానిని మళ్ళీ కొనక్కర్లేదు అని చెప్పారు. సరే, వచ్చే మీటింగ్ కి కలిసేటప్పటికి ఆ స్క్రిప్ట్ తీసుకొని రా, మనం అందరం ఎవరు ఏమి పాత్ర పోషిస్తున్నారో సిర్ణయించుకొని ప్రాక్టీస్ మొదలెడదాము అని చెప్పాను.

స్క్రిప్ట్ రెడీ అయిపోయింది, నయానో భయానో ఏక్టర్లని కూడా సంపాదించేసాను, ఇంకెంత! ఒక నాలుగైదు సార్లు ప్రాక్టీస్ చేస్తే, అయిపోతుంది.. అన్నీ రెడీ సెట్ అనుకున్నాను. రిలాక్స్ అయిపోయాను!

ఆ అమ్మాయి మరుసటి వారం ఫ్లోరిడా పెళ్ళింది. నాకు ఆ స్క్రిప్ట్ గురించి ఏమీ చెప్పకుండానే! వాళ్ళు అక్కడ ఒక వారం వుండిపోయారు. అంతకు ముందు వారం ఆమెతో ఆ పిషయం follow-up చెయ్యటానికి నేను చాలా బిజీ గా వుండి ఈ పిషయమే మర్చిపోయాను. ఇంక సరిగ్గా రెండు వారాలు వుంది అనగా, నా వాలంటీర్స్ అడిగారు డ్రామా సంగతి ఏమైందీ అని! నాకు సిద్ర నుండి మెళకువ వచ్చింది!!

అప్పటికప్పుడు మళ్ళీ అందరినీ మీటింగ్ అంటూ కూర్చోపెట్టాను. ఇక్కడ నుండీ మొదలయ్యాయి నా కష్టాలు. నా డ్రామా వలంటీర్లు ముగ్గురు ఫ్లోరిడా లో వున్నారు. వారం వరకూ రారు. మా దగ్గర స్క్రిప్ట్ లేదు. అసలు ఏమీ చేస్తున్నామో కూడా తెలీదు. ఇటు మా సర్వర్లు అన్నీ మంచి బిజీ సీసన్ కనుక అక్కడ అక్కడ ఎవో మొరాయిచటం తో మా సపోర్ట్ గ్రూప్ నుండి రిక్రుట్ చేసిన వలంటీర్లు ఎక్కువ సేపు మీటింగ్ లో కూడా కూర్చునే పరిస్థితి కాదు. నాకు కూడా చూడాల్సినవీ, చెయ్యాల్సినవీ బోలెడు పనులు! సరే, మా ఫ్లోరిడా టీమ్ వచ్చేవరకూ ఆగటం కష్టం కనుక, మనమే ఏదో ఒకటి చూద్దాం అని డిసైడ్ అయ్యాము.

Online రెసెర్చ్ మొదలెట్టాను Murder Mystery ఆటలు గురించి. ఎన్నో పిషయాలు తెలిసాయి. కాకపోతే కార్పొరేట్ గేమ్స్ అన్నీ కొనవలసిందే. ఎక్కడ ఉచితం గా వచ్చే స్క్రిప్ట్ దొరకలేదు. మా ఎకౌంట్స్ మేనేజర్ ని అడిగితే నా బడ్జెట్ చెప్పారు. సరే, ఆ బడ్జెట్ లో స్క్రిప్ట్ కొనటం, దానికి అవసరమైన వస్తువులు కొనటం ఒక ప్లాన్ వేసుకున్నాను. ఇప్పుడు సిర్ణయం తీసుకోవలసినది నేను ఒక్కదాన్నే కాదు. ఒక టీమ్ ని రిక్రూట్ చేసుకున్నాక ప్రతీ సిర్ణయం ఆ టీమ్ ని సంప్రదించి ఏకాభిప్రాయం కాకపోతే కనీసం ఎక్కువ మంది అంగీకరించిన స్క్రిప్ట్ కొనే సిర్ణయం చేయాలి. అలా ఒక నాలుగైదు స్క్రిప్ట్ లు ఎంపిక చేసి, అందరికీ మళ్ళీ పంపించాను వాటిల్లో వాళ్ళకి నచ్చినది

సెలెక్ట్ చేయమని!

ఈలోగా నేనూ చేసే ఈ గోల కి కొంత మంది నన్ను చూడగానే, "డ్రామా గురించయితే ఇప్పుడు కాదు!" అనటం మొదలెట్టారు. నాకు అనుమానం వేసింది మరీ నేను వీళ్ళని పీడిస్తున్నానేమో!? అని. కానీ నాకు తిక్క రేగిన విషయం నా డ్రామా లో లేని వాళ్ళు కూడ ఈ రకం జోకులు వేయటం. రెండు మూడు సార్లు చూసాను. ఆఖరికి ఇలాంటి కటింగ్స్ చూస్తే ఏదో ఒకటి అంటించకుండా వుండటం నాకు కష్టం. కనుక తగు రీతి లో సమాధానం చెప్పాను.. "నువ్వు నాకు ఉపయోగం లేవులే నీ దగ్గరకి ఎందుకు వస్తానూ?" అని. కొంచెం చిన్నబుచ్చుకున్నట్టు గమనించి, అయ్యో పాపం అనిపించినా, మళ్ళీ వాళ్ళకేం తెలుసు నేను పడుతున్న పాట్లు.. సాయం చేయక పోగా మళ్ళీ నాతో పెట్టుకుంటారా!? అని నాకు నేను సమాధానం చెప్పేసుకొని, దులిపేసుకున్నాను.

మా టీమ్ లో అమ్మాయి మాయ చెప్పారు, మనం ఏదో వొకటి డిసైడ్ చేసెయ్యాలి. ఇంక పది రోజులు వుంది అంతే! లేకపోతే మనకి ప్రాక్టిస్ చేయటానికి అసలు టైము వుండదు అని. సరే, అని ఆఖరి సారి మరో మీటింగ్ పిలిచి, దానిలో కొన్ని ప్రింటవుట్లు తీసుకెళ్ళి మొత్తానికి ఒక స్క్రిప్ట్ ని ఫైనలైజ్ చేసేసాము. వెంటనే దానిని కొనేసి, డవున్ లోడ్ కూడా చేసేసాను. ఇంక మిగిలినది ఎవరెవరు ఏవేవి పాత్రలు పోషిస్తారు అని!

నేను అంతవరకూ నా టీమ్ లో వాళ్ళు పాత్రలు పోషిస్తారు. నేను కేవలం దానిని ఆర్గనైజ్ చేస్తాను అని అనుకున్నాను. మొత్తం వున్నవి ఆరు పాత్రలు. ముగ్గురు మగ వాళ్ళు, ముగ్గురు ఆడవాళ్ళూ కావాలి. నాకు ఖచ్చితం గా ఏ పాత్ర ఇచ్చినా చేస్తాము అని చెప్పిన వారు నలుగురు (ముగ్గురు మగ పాత్రలూ దొరికేసాయి కానీ అమ్మాయిల్లో ఒక్క ఆండ్రియా మాత్రమే ఏ పాత్ర ఇచ్చినా చేస్తాను అని మాట ఇచ్చారు). నాకు నటించటానికి ఏమీ అభ్యంతరం లేదు కానీ, నేను నటిస్తూ మొత్తం పనులు చూసుకోవటం కష్టం అని నేను నటించవద్దు అనుకున్నాను. అయితే, మా టీమ్ లో మొత్తం ఆరుగురు నటీ నటులని ఎంపిక చేయటం కష్టం అయిపోయింది.

ఇంక నేను ఒక పాత్ర పోషించటానికి నిర్ణయించుకొని, పనులు అవీ చూసే బాధ్యత మాయ, సమయ, గౌతం లకి అప్పగించాను. సారా ని కూడా మొహమాటం పెట్టో బలవంతం పెట్టో నటించటానికి ఒప్పించేసాను. అలా ఆరు పాత్రలకీ ఆరుగురు నటీనటులు దొరికారు. వాళ్ళకి వాళ్ళు పోషించే పాత్రల స్క్రిప్ట్ అందించే నాటికి మా ఈవెంట్ ఇంక సరిగ్గా నాలుగు రోజులు మిగిలింది!

మా స్క్రిప్ట్ లు ఒకసారి అందరం కలిసి చదివాము. అది అవుతూనే మా డ్రామా లో ప్రధాన పాత్ర కోసం ఒప్పించిన సారా తనకి భయం గా వుంది, తను ఆ పాత్ర వెయ్యలేను, దానికి చాలా డైలాగులు వున్నాయి అని చేతులెత్తేసారు! ఆండ్రియా, రామ్, జో తమ పాత్రలని చక్కగా అర్థం చేసుకొని తమ స్వంత డైలాగులతో రెడీ అయిపోయారు. సారా చెప్పినట్టుగానే ఆమె పాత్ర కి చాలా డైలాగులు వున్నాయి. సరే, ఆడ్రియా ఒప్పుకుంటే ఆమెని కనుక్కొని ఇద్దరినీ వాళ్ళ పాత్రలు మార్చుకోమని చెప్పాను. ఇది జరిగేనాటికి మాకు ఇంక రెండు రోజులు మిగిలింది, ఒక్క పూర్తి ప్రాక్టీస్ కూడా జరగలేదు. ఇంకొక ప్రధాన పాత్ర కి ఒప్పుకున్న కెన్ సపోర్ట్ టీమ్ కావటం తో చాలా బిజీ గా వుండి తను ప్రాక్టీస్ సెషన్ కి రావటం కష్టం అని చెప్పారు. కానీ రిట్రీట్ రోజుకి అన్ని సిద్ధం గా చదువుకొని ప్రాక్టీ చేసుకొని వస్తాను అని వాగ్దానం చేసారు!!

మర్నాడు అందరం ఒకసారి ప్రాక్టీస్ చేసాము. ప్రతీ వాళ్ళూ స్క్రిప్ట్ చూస్తూ డైలాగులు చెప్పటం చూసి నాకు, మా ఆర్గనైజర్ల కీ బెంగ పట్టుకుంది. మా డ్రామా కి కావలసిన వస్తువులు అన్నీ కొనటం అయింది. సౌండ్ ఎఫెక్ట్ లు రెడీ చేసుకున్నారు మా ఆర్గనైజర్ల బృందం. ఇంతలో మా మ్యూజిక్ టీమ్ ఆర్గనైజర్ నన్ను అడిగారు, ఇంతకీ మీ ఈవెంట్ ఎప్పుడు, నేను డిన్నర్ కి ముందు కానీ డిన్నర్ కి తరువాత కానీ నా మ్యూజిక్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నాను అని! ఇక్కడ ఒక ఇబ్బంది. మా డ్రామా లో పధాన పాత్ర పోషిస్తున్న కెన్ వంటగాళ్ళ టీమ్ లో కూడా వున్నారు. అలాగే మా ఆర్గనైజర్లు మాయా, గౌతమ్ లు వంట సెక్షన్ లో వుంటారు. కనుక డిన్నర్ కి ముందు మా డ్రామా పెట్టుకోవటానికి వాళ్ళకి కుదరదు. ఇంకా మా ఇబ్బందులు పెంచటానికి అన్నట్టు కెన్ తను మ్యూజిక్ టీమ్ లో కూడా వున్నాను అని చెప్పారు. నాకు ఏమీ తోచటం మానేసింది. రామ్ వాళ్ళ మార్కెటింగ్ ప్రెజెంటేషన్ తో బిజీ గా వున్నారు. మేము ప్రాక్టీస్ చేస్తుండగా రెండు మూడు సార్లు మా టీమ్ లో వాళ్ళం ఎవరో ఒకళ్ళు పిలవటం, బయటకి వెళ్ళవలసి రావటం తో ప్రాక్టీస్ కి బ్రేక్ వచ్చింది. ఇంక ఒక అరగంట ప్రాక్టీస్ చేసాక రామ్ అన్నారు, మర్నాడు, అంటే శుక్రవారం పని అయిపోయాక, ఒక గంట లేట్ గా వుండి ఒక సారి ఫైనల్ ప్రాక్టీస్ చేసి, శనివారం పొద్దుట చిన్నగా అక్కడ సెట్టింగ్ అదీ చూసుకుంటే సరిపోతుంది అన్నారు. నాకెమో బెంగ చూస్తే అంతా ఇంకా స్క్రిప్ట్ చూస్తూ డైలాగులు చెప్తున్నారు.. కనీసం డైలాగులు బట్టీ పట్టకపోయినా ఏ సందర్భం లో ఏం మాట్లాడాలో అయినా అందరూ తెలుసుకుంటే బాగుంటుంది, కావలంటే అప్పుడు ఏం తోచితే అది చెప్పచ్చు అన్నాను. అంతా సరే అని తలూపారు.

ఇంక నేను కూడా నా డైలాగులు తెలుసుకోవాలి కదా! చెప్పొద్దూ అందరినీ ఇలా షంటుతున్నా కానీ నేను నా డైలాగులు చూసుకోవటం నాకూ కుదరలేదు. మాకు మా సర్వర్ల తో ఇబ్బందులు రావటం తో వాటిని చెక్ చేయటం లో నేనూ బిజీ గా వున్నాను. అలాగే గౌతమ్ సరిగ్గా అప్పుడే ఏదో నెత్తి మీదకి వచ్చిన బగ్ వలన తనూ బిజీ అయిపోయారు.

శుక్రవారం మూడింటికి ఆండ్రియా నా దగ్గరకి వచ్చి, ఎవరూ పని చేసే మూడ్ లో ఎలాగూ లేరు, ఇప్పుడు ప్రాక్టీస్ చేసేద్దాం, నాకు వర్క్ తరువాత లేట్ గా వుండటం కుదరదు అని చెప్పారు. రామ్ నీ, జో నీ అడిగితే వాళ్ళు రెడీ అన్నారు. సారా ని అడిగితే అయ్యో నేను ఇంకా స్క్రిప్ట్ చదవటం అవలేదు. అయిదింటికి అన్నావు కదా ప్రాక్టీస్ అప్పుడే ఎందుకు? అని అన్నారు. అలాగే ఎప్పుడూ బిజీ గా వుండే కెన్, గౌతం లు తాము బిజీ గా వున్నామనీ, మేము మొదలెడితే వచ్చి మాతో జాయిన్ అవుతామనీ చెప్పారు. మాయా, సమయలని పట్టుకొని ఆఖరి ప్రాక్టీస్ మొదలెట్టాము. కొంచెం బానే జరుగుతున్నట్టు అనిపించింది. అన్నిటికన్నా, మేము చేస్తున్నది మాకే నవ్వు వస్తోంది, ఈ మొత్తం నాటకం ముఖ్యోద్దేశం అదే, మమ్మల్ని మేము ఎంజాయ్ చేస్తూ చూసే వాళ్ళకి బోర్ కొట్టకుండా చేయటం. అవటానికి ఇది మర్డర్ మిస్టరీ అయినా, పూర్తిగా కామెడీ తో నిండిన మర్డర్ మిస్టరీ. కనుక కావలసినంత డ్రామా తో అందరినీ మేము నవ్వించాలి. జో, ఆండ్రియా చక్కగా దానిని పండిస్తున్నారు. అలాగే రామ్ కూడా తన పాత్ర ని ఎక్కడ ఏమి చేస్తే నవ్వు వస్తుందో ఒక అవగాహన కలిగి వున్నారు. ఇంక నాది కొంచెం సీరియస్ పాత్ర. నేను మరీ ఎక్కువ ఇన్వాల్వ్ అయిపోతుండటం చూసి నన్ను కొంచెం రిలాక్స్ అవమంటూ సూచనలు చేసారు దాదాపు అందరూ. నాకెమో చచ్చేంత టెన్షన్.. ఎలా చేస్తామో.. నవ్వుల పాలు అవుతామెమో అని!

కెన్ మా ప్రాక్టీస్ మొత్తం అయింది కానీ తను రావటం అవలేదు. దానితో, మర్నాడు సాయంత్రం మా ప్రోగ్రామ్. కనుక మధ్యాహ్నం అంతా బాస్కెట్ బాల్ కానీ సోకర్ కానీ ఆడుతూ బిజీ గా వుండగా

మేము డిన్నర్ హాల్ లో వెళ్ళి ఒకసారి ప్రాక్టీస్ చేద్దాం అనుకొని సర్దిచెప్పుకున్నాం.

అసలు రోజు రానే వచ్చింది.

రెండున్నర కి మా గేమ్స్ టీమ్ ఆర్గనైజర్ హాజె వచ్చి నన్ను అడిగారు మా డ్రామా ప్రాక్టీస్ ఎప్పుడు, అది అయ్యాక తను ట్రెజర్ హంట్ ప్రోగ్రాం ప్లాన్ చెయ్యాలి మా మ్యూజిక్ టీమ్ వాళ్ళ ప్రోగ్రాం మొదలెట్టేలోపు అని. అక్కడ మూడింటి నుండి ఒక గంట మేము ప్రాక్టీస్ చేస్తాము అని చెప్పాను. అదేమిటీ మరీ బాస్కెట్ బాల్ గేమ్ వుంది మూడింటికి అన్నారు. మా డ్రామా టీమ్ ఎవరమూ ఆ గేమ్ లో వుండం అని ఖచ్చితం గా చెప్పాను. కానీ సారా, ఆండ్రియా లు స్టార్ ప్లేయర్లు. నేను మేము బేస్కెట్ బాల్ గేమ్ లో వుండము అని చెప్పటం చూసి సారా "నాకు బాస్కెట్ బాల్ ఆడాలని వుంది" అని గారం పోయారు. లేదు అని స్కూల్ టీచర్ లెక్క దబాయించేసాను. రామ్, జో ఇంకా మాయా కూడా పాపం నేను మెత్తపడతానేమో అన్నట్టు ఆశగా నా వైపు చూసారు. కానీ అప్పటికే టెన్షన్ లో మునిగిపోయిన నేను ఎక్కడా వాళ్ళని జారిపోనివ్వలేదు. డ్రామా టీమ్ అంతా నాతో కలిసి ప్రాక్టీస్ కి రావల్సిందే అని మరోసారి ఖచ్చితం గా అన్నాను. ప్రాక్టీస్ అక్కర్లేదు అని పాపం వెనకాల నుండి నెమ్మదిగా గొణిగారు. అంతే నేను ఆఖరి అస్త్రం వుపయోగించేసాను. సరే, మీ ఇష్టం వచ్చినది చేసుకోండి.. నాకు మాత్రం మన ప్రాక్టీస్ మీద బోలెడంత అనుమానం గా వుంది. అసలు ప్రాక్టీస్ లేకుండా సాయంత్రం ప్రోగ్రామ్ పెట్టుకోవటం మమ్మల్ని మేము నవ్వులపాలు చేసుకోవటమే అని అక్కడ నుండి వచ్చేయబోయాను.. నా వెనుకాలే మా డ్రామా టీమ్ కూడా వచ్చారు ప్రాక్టీస్ కి :-)

అందరం మా సెట్టింగ్ ని డిస్కస్ చేసుకొని, అన్నీ అయేసరికి దాదాపు పదిహేను నిమిషాలు అయింది. అక్కడ మా తతంగం నవ్వుతూ గమనిస్తున్న వాళ్ళని అక్కడ నుండి వెళ్ళిపోమని చెప్పాము. వాళ్ళ ఎదురుగా ప్రాక్టీస్ చేస్తే మర్డర్ మిస్టరీ తెలిసిపోతుంది, సాయంత్రం వాళ్ళకి మళ్ళీ ఏమీ సస్పెన్స్ వుండదు అని వాళ్ళని బతిమాలో బెదిరించో మొత్తానికి వాళ్ళని బయటకి తోసేసి తలుపులు వేసేసాము. మా ప్రాక్టీస్ మధ్య లో వుండగా చూస్తే, అద్దాల తలుపుల్లోంచి అంతా పాపం బందిఖానా లోని బందీల్లా బయట నుంచొని చూస్తున్నారు. మాకే మళ్ళీ బాధ వేసి, సరే వాళ్ళందరి ఎదుటా ప్రాక్టీ చేసినా చెయ్యక పోయినా ఒకటే, ఇంక మాలోని స్పాంటేనియస్ ప్రతిభ మీద ఆధారపడి, ఆపైన దేవుడి మీద భారం వేసేసి మా ఆఖరి ప్రాక్టీస్ సెషన్ కి కూడా తెర దించాము.

ప్లాన్ ప్రకారం మేము డిన్నర్ సర్వ్ చేసాక మా డ్రామా మొదలెట్టాలి. అయితే, ఎనిమిదింటికి సర్వ్ చెయ్యాల్సిన డిన్నర్ లేట్ అయేలా వుంది అని మా కుకింగ్ టీమ్ హెడ్ చెప్పారు. అంతా అలసిపోయి ఖాళీ గా కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఇప్పుడే సరైన టైము అనిపించింది. మా వాళ్ళని ఇప్పుడు మొదలెట్టేద్దామా అని అడిగితే నా నెత్తి మీద బాంబ్ వేసారు. మేము ఆల్రెడీ చాలా బీర్లు ఎక్కించేసి వున్నాం. రేపు పొద్దుట బ్రేక్ ఫాస్ట్ టైము లో వేద్దాం. ఇప్పుడు మేము ఏమీ మాట్లాడే లేక చేసే స్థితి లో లేము అని! నాకు భోరుమని ఏడవాలనిపించింది. ఇంతా చేసి దీనికోసమా అని! కానీ నా మామూలు హిట్లర్ అవతారం ఎత్తి అందరినీ "ఎహై నడవండి" అని గద్దించేసాను.

అందరూ మళ్ళీ నన్ను తిట్టుకుంటూ డ్రెస్ అయ్యారు డ్రామా కోసం. డిన్నర్ ఏర్పాట్లలో బిజీ గా వున్న మాయా, గౌతమ్, కెన్ లని కొద్ది నిమిషాల కోసం లాక్కొచ్చాను. మొత్తానికి మా డ్రామా మొదలెట్టాము. మాయా సమయ అందరికీ క్లూ షీట్లు ఇచ్చారు. సమయ ప్రేక్షకులలో కలిసి మాకు అవసరమైన సహాయం చేయటానికి కూర్చున్నారు. తెర వెనుక మాయా ఒక స్క్రిప్ట్ తో మేము అన్నీ

సరిగా చేస్తున్నామో లేదో చూడటానికి రెడీ అయ్యారు. గౌతమ్ మాకు అన్నీ సమయానికి అందించటానికి సామాన్లు రెడీ పెట్టుకున్నారు.

నేను వేసినది నెర్డ్ టైపు వేషం. కనుక దాని కోసం రెండు పోనీ టెయిల్స్ వేసుకున్నాను. నా వేషం చూసి మా కొలీగ్ స్కాట్ ఏదో కామెంట్ చేసారు సరదాగా. ఆయన మాట్లాడుతున్నారు అని తెలుసు కానీ టెన్షన్ లో నాకు ఆయన మాటలు ఏమీ చెవికి ఎక్కటం లేదు. కళ్ళు తిరిగినట్టు అనిపించింది.. నాకు స్పృహ తెలిసేప్పటికి అక్కడ వున్న గోడ అంచు మీద ధబ్బున పడ్డాను. చూస్తే నుదిటి మీద ఇంత బొప్పి లేచింది!! ఒక బీర్ తాగు, టెన్షన్ అంతా పటాపంచలు అవుతుంది అని సలహా ఇచ్చారు. కానీ నెత్తి మీద బొప్పి తో మొత్తం స్పృహ లోకి వచ్చేసాను!

నా భయాలన్నీ పటాపంచలు చేస్తూ అంతా చాలా ధైర్యం గా నటించారు. మా నటన చూస్తూ, మేము హాస్యం అనుకున్న చోట జనాలు మేము ఆశించిన విధం గా విరగబడి నవ్వుతూ మా నాటకాన్ని ఎంజాయ్ చేయటం చూసి మాలో కూడా బోలెడంత ఉత్సాహం వచ్చి అంతా "చేతిలో స్క్రిప్ట్ పేపర్లు పట్టుకొని వాటిని చూస్తూ" నటించాము! నాటకం చివరి దశకి వచ్చింది. అనుకున్న విధం గా రెండు మర్డర్లు అయ్యాయి. అందరినీ వాళ్ళకి ఇచ్చిన క్లూ షీట్ లలో ఎవరు దోషి అన్నది రాయమని మా ఆర్గనైజర్ చెప్పారు. ఈ దశ లో ప్రేక్షకులు వాళ్ళు దోషి అనుకున్న పాత్రధారి ని ఇంటరాగేట్ చెయ్యచ్చు, ఏమైనా అడగచ్చు, వాళ్ళు ఎటు వెళ్తే అటు వెంబడించి, కూపీలు లాగవచ్చు. జనాల్లో అంతా నేను దోషి అనుకున్నారు. నన్ను నలు వైపుల నుండి జనాలు ప్రశ్నలు వేయటం మొదలెట్టారు. నేను కూడా స్క్రిప్ట్ లో సూచించిన విధం గా "నాకే పాపమూ తెలీదు" అని దబాయించటం మొదలెట్టాను.

ఇంతలో చిన్న mix up జరిగి పోయింది!!

మా ఆర్గనైజర్ గౌతమ్ తన స్క్రిప్ట్ పేపర్లు ఆర్డర్ లో పెట్టుకోక పోవటం వలన రెండు పేజీల ముందుగా అసలు దోషి ని బయటకి లాక్కొచ్చేసారు!!

కానీ మా అదృష్టవశాత్తూ జనాలు అంతా నన్ను ప్రశ్నించటం లో గోల గోల గా వుండి అంతా అసలు దోషి confession వినలేదు. జరిగిన పొరపాటు మిగిలిన ఆర్గనైజర్లు గమనించి గబ గబా ఆమెని లోపలికి మళ్ళీ తీసుకొని పోయారు!

అది గమనించిన నాకు ఇంక నవ్వు ఆగలేదు. ఈ లోగా జరిగినది ఏమీ గమనించని మా డిటెక్టివ్ పాత్రధారి రామ్ చూడండి "మనీ" చిత్రం లో కళ్ళు చిదంబరం "Where is the body?" అంటూ కోర్ట్ లో నటిస్తారు, ఆ మాదిరి గా "Who is the killer?" అని జనాలని అడుగుతున్నారు. ఈపాటికి ఆయన తప్ప మిగిలిన అందరం అక్కడ జరిగిన తమాషా అర్థం అయి ఆర్గనైజర్లూ అంతా పొట్టచెక్కలయ్యేలా వస్తున్న నవ్వు ఆపుకోవటం లో సతమతమౌతున్నాము.

ఇలా ఆ రెండు పేజీలు అయ్యాక మళ్ళీ అసలు దోషి ని బయటకి లాక్కొచ్చారు గౌతమ్. ఈ సారి కొంత మంది మేము అంతవరకూ ఎందుకు నవ్వుతున్నామో అర్థం చేసుకొని వాళ్ళు కూడా మాతో జత కలిసారు. కొంత మంది అదేదో ప్రేక్షకులని తికమక పెట్టడానికి మేము చేసిన చిట్కా అనుకున్నారు! ఈ సారి స్క్రిప్ట్ ప్రకారం అసలు దోషి ని అందరికీ చూపించి, రామ్ అసలు మొత్తం

నేరం ఎలా జరిగింది, తన పరిశోధన అంతా వివరించారు.. అందరం నాటకం అయిపోయింది అన్నట్టు ప్రేక్షకులకి అభివాదం చేసాము.. మేము ఊహించని విధంగా చప్పట్లతో హాల్ దద్దరిల్లింది!

నేను నా పాత్ర లో జీవించేస్తూ తనని నిజంగానే choke చేసేసాను అని ఆండ్రియా కంప్లెయింట్ చేసారు. నేను చంపుతా అని బెదిరించిన కెన్ ఇప్పటికీ నేనంటే భయపడుతున్నారు.. ఏంటీ క్లైమాక్స్ ఏమంటే, అసలు మొత్తం నాటకం ప్రాక్టీస్ లో ఎప్పుడూ పాల్గొనని కెన్.. "నా పాత్ర ని ఆ అసలు హంతకురాలు ఎందుకు చంపేసారు?!" అని అయోమయం గా అడగటం!

---

మీ సూచనలూ, సలహాలూ రచయిత్రి SKU కి తెలియజేయండి.
మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి